

## పోర్టులో ఘనంగా సీఐఎస్ఎఫ్

# రైజింగ్ డే వేడుకలు

విశాఖపట్న(ఎరుకన్యూస): విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 56వ సీఐఎస్ఎఫ్ రైజింగ్ డేను సాలిగ్రామపురం సీఐఎస్ఎఫ్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సీఐఎస్ఎఫ్ యూనిట్ సీనియర్ కమాండెంట్ సతీశ్ కుమార్ బాజ్‌పాయ్ పర్యవేక్షించారు.(పోర్టు చైర్పర్సన్ డా. ఎం. అంగముత్తు, ముఖ్య అతిథిగా హాజరై పరేడ్ ను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలను నిరంతరం రక్షించేందుకు సీ.ఐ.ఎస్. ఎఫ్ సిబ్బంది సేవలను కొనియాడారు. దేశవ్యాప్తంగా ముఖ్యమైన ప్రాజెక్టుల భద్రత కోసం వారి కృషి ఎనలేనిదని

▶ 4వ పేజీలో..

# రైజింగ్ డే వేడుకలు

ప్రశంసించారు. ఈ వేడుకలలో భాగంగా సముదాయంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డాగ్ షో, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన, పిరమిడ్ ఫార్మేషన్, ఫైర్ డ్రిల్స్ నిర్వహించి, అత్యున్నత స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి అధికారులు పి.ఎస్.ఎల్. స్వామి,సతీశ్ కుమార్ బజ్‌పాయ్ హాజరయ్యారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ మీడియాకు తెలిపారు.

# VPA celebrates 56th CISF Raising Day

Visakhapatnam: The Visakhapatnam Port Authority (VPA) celebrated its 56th CISF Raising Day at the CISF Complex, Kailashpuram, on Monday. The event featured a ceremonial parade in honour of VPA Chairperson M Angamuthu, who lauded CISF personnel for their dedication. The celebrations included a plantation drive and skill demonstrations like Martial Arts, Fire Drills and others

# సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టు అథారిటీ 56వ సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే వేడుకలను సాలిగ్రామపురం సిఐఎస్ఎఫ్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ముఖ్య అతిథిగా హాజరై సిఐఎస్ఎఫ్ యూనిట్ పరేడ్‌ను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలను నిరంతరం రక్షిస్తున్న సిఐఎస్ఎఫ్ సిబ్బంది సేవలను కొనియాడారు. సిఐఎస్ఎఫ్ యూనిట్ తన నైపుణ్యాలను ప్రదర్శించింది. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ సిఐఎస్ఎఫ్ యూనిట్ సీనియర్ కమాం డెంట్ సతీశ్ కుమార్ బాజ్‌పాయ్ పర్యవేక్షించారు. విపిఎ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పిఎస్ఎల్.స్వామి హాజరయ్యారు.